# నిర్మాణాత్మక మూల్యాంకనం-2

## అధ్యాయాలు – 3,4

**Name:…………………………………….. Section:………… Roll No:………....     Max.Marks:20**

…………………………………………………………………………………………………………………

**I. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.   2 x 4 = 8 మా.**

**1)** ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులను ఇలా అడిగారు, "మిథ్యా ప్రతిబింబాలను ఏర్పరిచే దర్పణాలు ఏవి?". దానికి సమాధానంగా సాకేత్, "పుటాకార దర్పణాలు"అని, స్పందన, "కుంభాకార దర్పణాలు"అని మరియు రీటా, "సమతల దర్పణాలు"అని చెప్పారు. నీవేమంటావు? ఏ సమాధానాన్ని సమర్థిస్తావు? వివరింపుము.

**2)** ఆమ్లాలు విద్యుత్ వాహకతను ప్రదర్శిస్తాయని చూపే ప్రయోగపు పటమును గీయండి.

**II. ఈ క్రింది ప్రశ్నలకు సంక్షిప్త రూపంలో సమాధానము వ్రాయండి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.   2 x 2 = 4 మా.**

**3)** మిథైల్ ఆరంజ్ ను ఉపయోగించి ఆమ్లాలను, క్షారాలను ఎలా పరీక్షిస్తారు?

**4)** దర్పణమునకు వెనుక భాగంలో ప్రతిబింబాలను ఏర్పరిచే దర్పణాల పేర్లు తెల్పండి.

**III. ఈక్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానము వ్రాయండి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 2 x 1 = 2 మా.**

**5)** $m = + 1.2$ అయిన అది ఎటువంటి దర్పణము?

**6)** కేంద్రీకృత కాంతి కిరణాల వలన ఏర్పడు ప్రతిబింబం ఏమిటి?

**IV. సరియైన సమాధానమును ఎంపిక చేయండి. సమాధానమును కుండలీకరణము నందు ఉంచండి.   6 x 1 = 6 మా.**

**7)** ప్లాస్టర్ ఆఫ్ పారిస్ [ ]

**A.** $CaSO_4. 2H_2O$  **B.** $CuSO_4. 5H_2O$

**C.** $Na_2CO3. 10H_2O$  **D.** $CaSO_4. \frac{1}{2}H_2O$

**8)** క్లోరోఫామ్ తయారీ లో దీనిని ఉపయోగిస్తారు [ ]

**A.** జిప్సం  **B.** సోడియం కార్బోనేట్

**C.** సోడియం బైకార్బోనేట్  **D.** బ్లీచింగ్ పౌడర్

**9)** ఒక ద్రావణం యొక్క $P^H = 7$, అయితే అది ………… [ ]

**A.** ఒక ఆమ్లం  **B.** ఒక క్షారం

**C.** ఒక తటస్థ పదార్థం  **D.** పైవేవీ కాదు

**10)** పరావర్తనం జరిగినపుడు [ ]

**A.** $i = r$  **B.** $i < r$  **C.** $i > r$  **D.** $i \leq r$

**11)** ఎంటాసిడ్ ట్యాబ్లెట్ల లో ……………………………….ఉండును. [ ]

**A.** బలమైన ఆమ్లం  **B.** బలమైన క్షారం

**C.** బలహీన ఆమ్లం  **D.** బలహీన క్షారం

**12)** ప్రక్క నున్న పటంలో గల బొమ్మ …………….. దర్పణం. [ ]



**A.** పుటాకార  **B.** కుంభాకార

**C.** సమతల  **D.** పైవేవీ కావు

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com